హక్కులు కొనసాగాలంటే టీబీజీకేఎస్‌ను గెలిపించాలి

గోలేటి లో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- గోలేటి టీబీజీకేఎస్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం

రెబ్బెన, డిసెంబర్ 13: సింగరేణిలో కార్మికుల హక్కులు ఎప్పటి లాగే కొనసాగాలంటే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)ను భారీ మెజార్టీతో గెలిపించాలని అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కులు అన్నారు. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిటౌన్‌షిప్‌లోని టీబీజీకేఎస్ కార్యాలయంలో బుధవారం రాత్రి టీబీజీకేఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. కేసీఆర్‌కు సింగరేణి కార్మికులు అంటే చాలా అభిమానం అని దాంతో అనేక హక్కులు కల్పించడం జరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం అయిన టీబీజీకేఎస్ బాణం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే నాయకులందరూ అందుబాటులో ఉండి కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తారన్నారు. కోల్ ఇండియాలో లేని హక్కులు, జాతీయ కార్మిక సంఘాలు చేయలేని అనేక హక్కులు టీబీజీకేఎస్ యూనియన్ సాధించిందన్నారు. ఇండ్ల పట్టాలు ఇవ్వడం, లాభాలవాటా పెంచటం, బోనస్ పెంచడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో గోలేటి సర్పంచ్ పొటు సుమలత, రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోశ్, పీఏసీఎస్ ఛైర్మన్ కార్నాధం సంజీవ్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంగెం ప్రకాశ్‌రావు, కేంద్ర కమిటీ నాయకులు గెల్లి రాజలింగు, మంగిలాల్, మాజీ ఉపాధ్యక్షుడు నల్లగొండ సదాశివ్, జీఎం కమిటీ సభ్యులు కోగిలాల రవీందర్, చంద్రశేఖర్, మాంతు సమ్మయ్య, మారిన వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ పర్లపల్లి వనజ, మాజీ వైస్ చైర్‌పర్సన్ కుందారపు శంకరమ్మ, పిట్ కార్యదర్శులు కార్నాధం వెంకటేశం, మెరుగు రమేశ్, బూర శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్, అనుముల సత్యనారాయణ, రమేశ్, గడ్డం రవీందర్, విజ్జన్న, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు బోంగు వెంకటేశ్, చంద్రయ్య, శ్రీనివాస్, మసాడి నారాయణ, ఏరియా నాయకులు రాజేశం, కుమారస్వామి, భాస్కరచారి, వీరస్వామి, యాదగిరి, రామ్మోహన్, కిరణ్, రాజేశం, మహేశ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన టీబీజీకేఎస్ కార్యకర్తలు

పథకాలపై అవగాహన

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల పథకాలను రైతులకు వివరిస్తున్న అధికారులు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, డిసెంబర్13: కాగజ్‌నగర్ మండలంలోని నజ్రుల్ నగర్ గ్రామంలో బుధవారం రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి రామకృష్ణ మాట్లాడుతూ కొత్తగా పట్టా పాస్‌బుక్ పొందిన రైతులు ఎవరైనా ఉంటే యాసంగి సీజన్ కోసం రైతుబంధు పథకాన్ని పొందాలంటే ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ తీసుకొని ఏఈవో వద్ద ఆన్లైన్ చేసుకోవాలని తెలిపారు. అలాగే పీఎం కిసాన్ డబ్బులు పొందాలంటే ఈ-కేవైసీ తప్పకుండా చేసుకోవలని, అందుకోసం దగ్గర్లో ఉన్న మీసేవ కేంద్రానికి గాని ఏఈవో వద్దకి వెళ్లి చేసుకోవాలని కోరారు. కాగజ్‌నగర్ మండలంలో ఇంకా 511 మంది రైతులు ఈ-కేవైసీ చేసుకోకుండా ఉన్నారని, కావున రైతు సోదరులందరూ తప్పకుండా ఈ-కేవైసీ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శైలేశ్, రైతులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులకు సన్మానం

వాంకిడి,డిసెంబర్ 13: మండలంలోని ఇంధాని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు చేన్నురి ప్రకాశ్ సేవలను గుర్తుచేస్తూ బుధవారం ఉపాధ్యాయులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించారు. అలాగే ఖిరిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బదిలీపై వెళ్లిన మానుకుమార్‌ను, అలాగే నూతనంగా ఇంధాని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా వచ్చిన శివ చరణ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీఎస్ ఇంధాని ఉపాధ్యాయులు కలేరాం అమరేశ్వరి, శ్రావణి, భాగ్యలక్ష్మి, స్వేత సరస్వతి, నవేగుడ ప్రధానోపాధ్యాయులు సుభాశ్, సీఆర్పీ సందీప్ గ్రామస్తులు మారుతి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనాన్ని అందించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 13: విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీపీ అరిగెలా మల్లికార్జున్ అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లారం,ఆర్ఆర్ కాలనీలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో శశికల,ఎంపీవో ప్రసాద్, ఎంఈవో మనుకుమర్ సర్పంచ్ సీతారాం ఉన్నారు.

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్: వంటలను పరిశీలిస్తున్న ఎంపీపీ అరిగెలా మల్లికార్జున్

'పది' విద్యార్థులకు నమూనా పరీక్షలు

విద్యార్థులు రాస్తున్న పరీక్ష పరిశీలిస్తున్న ఏటీడీవో, ఏసీఎంవో

జైనూర్,డిసెంబర్ 13 : పదో తరగతి విద్యార్థుల నైపుణ్యాన్ని తెలుసుకోవడానికి ప్రత్యేకంగా పదో తరగతి విద్యార్థులకు నమూనా పరీక్షలు నిర్వహిస్తున్నామని జైనూర్ క్లస్టర్ ఏటీడీవో పురుషోత్తం ఏసీఎంవో ఉద్ధవ్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు రాస్తున్న నమూనా ప్రత్యేక పరీక్షల కేంద్రాన్ని వారు సందర్శించారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థులు రాస్తున్న పరీక్షల తీరును పరిశీలించారు. పది విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను ప్రత్యేక బృందం ద్వారా విద్యార్థులు రాసిన పరీక్ష పత్రాలను దిద్దుతారని తెలిపారు. ప్రత్యేక నమూనా పరీక్షలతో విద్యార్థుల నైపుణ్యం తెలుస్తుందని ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఆశ్రమోన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ కురుషాంగ నీలకంట్, జైనూర్ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండాడి సోనేరావు,ఎస్ ఇఆర్‌పి ఉయిక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

దహెగాంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

దహెగాం, డిసెంబర్ 13 : అధికారులు సమన్వయంతో పనిచేసి రైతుల అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు రైతులు మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా ధాన్యం కొనుగోలులో పారదర్శకత పాటించాలన్నారు. కచ్చితంగా 41 కిలోలు మాత్రమే జోకాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం ఇచ్చిన రైతులకు సకాలంలో డబ్బులు అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయంట్ కలెక్టర్ దాసరి వేణు, డీసీవో రారామణి,సింగిల్ విండో చైర్మన్ కొండ్ర తిరుపతిగౌడ్, వైస్‌చైర్మన్ రాపర్తి ధనుంజయ్, సర్పంచ్ పుష్పాల లక్ష్మి, ఎంపీటీసీ రాపర్తి జయలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్, సివిల్ సప్లై డీటీలు శ్యాంనాయక్, రాజ్‌కుమార్, సీఈవో బక్కయ్య పాల్గొన్నారు.

ఓటు నమోదుకు రంగం సిద్ధం

కెరమెరి, డిసెంబర్ 13 : నూతనంగా ఓటు నమోదు కార్యక్రమం నిర్వహిం చేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ముగి యడంతో స్థానిక సంస్థగత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టనున్నారు. 18 సంవత్సరాలు నిం డిన యువత నుంచి దరఖాస్తులు స్వీకరించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఓటు నమోదు కార్యక్రమంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మండలంలోని బూత్ లెవెల్ అధికారు లకు మండల అధికారులు సూచిస్తున్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై సదస్సు

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, డిసెంబర్13: కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిల్లలకు ఆర్థిక, సాంకేతికంగా ఎలా అభివృద్ధి చెందాలి, పొదుపు ఖాతాలను ఎలా నిర్వహించాలి, నగదు రహిత బదిలీలను ఎలా చేయాలి, ఏటీఎంను ఎలా వినియోగించాలి,వివిధ ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాల నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ జాన్ రాజా అభిషేక్, అధికారులు రాఘవేంద్ర, ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య, ఉపాధ్యాయులు జాడి కేశవ, అనిశ్ అహ్మద్, సత్యనారాయణ గౌడ్, పద్మజ, దుర్గం విస్తారి పాల్గొన్నారు.

బ్యాంక్ పథకాలను పిల్లలకు వివరిస్తున్న అధికారులు

మంత్రిని కలిసిన అరిగెల

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 13: బుధవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర నూతన మత్రివర్గంలో వ్యవసాయ , మార్కెటింగ్ ,హండ్లూమ్ టెక్స్ టైల్స్ శాఖల మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు.